# క్రిస్మస్ పర్వదినాన ప్రత్యేక ప్రార్థనలో పాల్గొన్న ఎమ్మెల్యే ఎంపీ








**పెన్ పవర్ బ్యూరో బాపట్ల డిసెంబర్ 25:**

క్రిస్మస్ పర్వదినం సందర్భంగా బాపట్ల పట్టణం సీబీ జెడ్ చర్చ్‌లో జరిగిన ప్రత్యేక ప్రార్థనలో ముఖ్య అతిథిగా పాల్గొని పాస్టర్లు, దైవజనులకు,ప్రజలకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేసిన బాపట్ల ఎమ్మెల్యే శ్రీ వేగేశన నరేంద్ర వర్మ రాజు మరియు లోక్ సభ ప్యానల్ స్పీకర్ మరియు బాపట్ల పార్లమెంట్ సభ్యులు తెన్నేటి కృష్ణప్రసాద్ – శిరీష గార్లు **ఈ సందర్భంగా ఎమ్మెల్యే నరేంద్ర వర్మ రాజు మాట్లాడుతూ:** ఎల్లలులేని సంతోషాలను బహూకరించే ఉత్సవం క్రిస్మస్. ఏసుక్రీస్తు పుట్టిన పవిత్రమైన రోజును ఆనందంగా జరుపుకోవాలని కోరుకుంటున్నాను. అందరిపట్ల కృతజ్ఞత, ప్రేమను కలిగి ఉండటం, ప్రజలతో మీ సంతోషాలను పంచుకోవడమే క్రిస్మస్. లోక రక్షకుడు, కరుణామయుడు అయిన క్రీస్తు బోధనలు ప్రతిఒక్కరికి మార్గదర్శకం.అందరూ సుఖ, సంతోషాలతో ఉండాలన్నదే ఏసుక్రీస్తు బోధనల సారాంశం. ప్రేమ, శాంతి ద్వారా ఏదైనా సాధించవచ్చని ఆచరించి చూపారు. ఏసుక్రీస్తు బోధనలను నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలి అని ఎమ్మెల్యే తెలిపారు.

## పిల్లి మాణిక్యరావు లిడ్ క్యాప్ చైర్మన్ కావటం ఆనందం

**తెలుగుదేశం పార్టీ చీరాల పట్టణ అధ్యక్షులు గజవల్లి శ్రీనివాసరావు**

**కష్టపడే ప్రతి ఒక్కరికి గుర్తింపు తెలుగుదేశం పార్టీలోనే**



**చీరాల, డిసెంబర్ 25,పెన్ పవర్**

చీరాల ప్రాంత వాసి, ప్రముఖ ఉద్యమ నేత పిల్లి మాణిక్యరావుకు, లిడ్ క్యాప్ చైర్మన్ పదవి రావడం ఎంతో ఆనందంగా ఉందని, తెలుగు దేశంపార్టీ చీరాల పట్టణ అధ్య క్షులు గజవల్లి శ్రీనివాసరావు హర్షం వ్యక్తం చేశారు. క్రిస్టమస్ వేడుకల్లోపాల్గొనేందుకు,ప్రము ఖ సీనియర్ నేత ఉసురుపాటి సురేష్ ఇంటికి వచ్చిన, లిడ్ క్యాప్ చైర్మన్ మాణిక్యరావు ను, గజవల్లి శ్రీనివాసరావు మర్యాదపూర్వకంగా కలిసి, శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా టిడిపి పట్టణా ధ్యక్షులు శ్రీనివాసరావు మాట్లా డుతూ, కష్టపడిన ప్రతి ఒక్కరి కి, తెలుగుదేశం పార్టీలోనే ఉం టుందని,మాణిక్యరావుకు చైర్మ న్ పదవి రావడమే నిదర్శనమ న్నారు.కార్యక్రమంలో నాయకు లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## చర్చిలో ప్రత్యేక ప్రార్ధనలలో పాల్గొన్న చీరాల ఎమ్మెల్యే ఎం. ఎం.కొండయ్య



**చీరాల, డిసెంబర్ 25,పెన్ పవర్**

క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకొని, సెయింట్ మార్క్స్ సెంటినరీ లూథరన్ చర్చ్ నందు, జరిగిన ప్రత్యేక ప్రార్థనలలో, చీరాల శాసన సభ్యులు మద్దులూరి మాల కొండయ్య, లిడ్ క్యాప్ చైర్మన్ పిల్లి మాణిక్యరావు తో కలిసి, పాల్గొన్నారు. చీరాల ఎమ్మెల్యే కొండయ్య, లిడ్ క్యాప్ చైర్మన్ మాణిక్యరావు లకు, సాదర స్వాగతం పలికి, మర్యాద పూర్వకంగా సన్మానించారు. ప్రత్యేక ప్రార్థనల అనంతరం ఎమ్మెల్యే కొండయ్య, లిడ్ క్యాప్ చైర్మన్ మాణి క్యరావు లు, ప్రజలందరికీ క్రిస్మస్ పర్వ దిన శుభాకాంక్షలు తెలియజే శారు. క్రీస్తు బోధనలు ఆచరణీ యమని, క్రీస్తు జననం మాన వాళికి పర్వదినం అని, క్రీస్తు మార్గం అనుసరణీయమని అన్నారు. ఎమ్మెల్యే కొండయ్య, లిడ్ క్యాప్ చైర్మన్ మాణిక్యరా వుల వెంట, చర్చి నిర్వాహకు లు అశోక్, పెద్ద సంఖ్యలో కూ టమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అగ్ర దేశాలకు దీటుగా భారత దేశాన్ని తీర్చిదిద్దిన ఘనత వాజ్ పేయిదే

***:టిడిపి పట్టణాధ్య క్షులు గజవల్లి శ్రీనివాసరావు***

**చీరాల, డిసెంబర్ 25,పెన్ పవర్**

ప్రపంచ అగ్రదేశాలకు దీటుగా, భారతదేశాన్ని తీర్చి దిద్దిన ఘనత, మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్ పేయి కే చెందుతుందని, టిడిపి చీరాల పట్టణాధ్యక్షులు గజవల్లి శ్రీని వాసరావు అన్నారు. వాజ్ పే యి శతజయంతి వేడుకలలో భాగంగా, బిజెపి కార్యాలయం లో, వాజ్ పేయి చిత్రపటానికి, పూలమాల వేసి, ఘనంగా నివాళులర్పించారు. దేశాభివృద్ధికి విశేష కృషిచేసిన వాజ్ పేయి సేవలను ప్రశంసించారు. కార్య క్రమంలో నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## పట్టణంలో మహానగరాల మాదిరే ఫుడ్ స్ట్రీట్ ఏర్పాటు : ప్రత్తిపాటి




**చిలకలూరిపేట పెన్ పవర్ ప్రతినిధి డిసెంబర్ 25**

క్రిస్మస్ పండుగ నాడు ప్రయాణికుల సౌకర్యార్థం పట్టణంలోని కళామందిర్ సెంటర్ లో బస్ షెల్టర్ ను మాజీ మంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఒక శు భదినాన ప్రజలకు, ముఖ్యంగా ఆర్టీసీ ప్రయాణికులకు ఉపయోగపడే బస్ షెల్టర్ ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. మున్సిపాలిటీ స్థలంలో స్థానిక తెదేపా సీనియర్ నాయకులు గోపతోటి అన్నారావు వారి మనవరాలు ఆమె భర్త మహేశ్ లు (వింజనంపాడు వాస్తవ్యులు) నిర్మాణం చేపట్టి, ప్రయాణికులు కూర్చోవడానికి అవసరమైన బెంచీలు, తాగునీరు వంటివి ఏర్పాటు చేయడాన్ని స్వాగతిస్తున్నానన్నారు. ప్రయాణికులు బస్ షెల్టర్ ను సద్వినియోగం చేసుకోవాలని, పరిశుభ్రంగా ఉంచి వినియోగించుకోవాలని మాజీ మంత్రి సూచించారు. అదే విధంగా త్వరలోనే చిలకలూరిపేట పట్టణ ప్రజల కోసం ఫుడ్ స్ట్రీట్ అందుబాటులోకి తీసురానున్నట్టు ఆయన చెప్పారు. హైదరాబాద్, విజయవాడ మహానగరాల మాదిరే ఫుడ్ స్ట్రీట్ ఏర్పాటు చేయాలని అందుకు అవసరమైన స్థలాన్ని మున్సిపల్ మరియు పోలీస్ విభాగాలు ఎంపిక చేయాలని పుల్లారావు సదరు శాఖల అధికారులను ఆదేశించారు. ఫుడ్ స్ట్రీట్ లో స్టాల్స్ ఏర్పాటు చేసే నిర్వాహకులు లాభాపేక్ష లేకుండా పట్టణ ప్రజలకు రుచికరమైన, నాణ్యతతో కూడిన ఆహారాన్ని అందించాలని మాజీ మంత్రి తెలిపారు.



## క్రైస్తవులందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు

### జనసేన నాయకుడు నవుబోతు తేజ..



**పెన్ పవర్ బ్యూరో బాపట్ల డిసెంబర్ 25**

బాపట్ల నియోజకవర్గంలోని క్రైస్తవులందరికీ క్రిస్మస్ పండగ శు భాకాంక్షలను బాపట్ల నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు నవుబోతు తేజ, అరమళ్ళ సుజిత్ తెలియజేసారు. క్రైస్తవుల పట్ల వారికున్న ప్రేమను క్రిస్మస్ దిన సందర్భంగా వివిధ చర్చిలలో బాపట్ల నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు నవుబోతు తేజ అరమళ్ళ సుజిత్ కలసి పండ్లు పంపిణీ చేసి క్రైస్తవులకు వారి పట్ల ఉన్న ప్రేమను చాటుకున్నారు. అ యేసు క్రీస్తు చల్లని దీవెనలు ప్రజలపై ఉండాలని జనసేన నాయకులు తెలియజేశారు. ఈ సందర్భంగా జనసేన నాయకుడు నవుబోతు తేజ మాట్లాడుతు క్రైస్తవులంటే క్షమాపణ కలిగి, దయా హృదయం కలిగి ఉండాలని ఆయన అభిప్రాయపడ్డారు.ప్రపంచంలో జరిగే అన్ని పెద్ద పండుగలలో క్రిస్మస్ కూడా ప్రధానమైనదని ఆయన సూచించారు. జనసేన పార్టీ ఎప్పుడు ఇటువంటి కార్యక్రమాలు చేస్తూ క్రైస్తవులకు అండగా ఉంటుందని ఆయన తెలియజేశారు.



## బాపట్ల రూరల్ సీఐగా బాధ్యతలు స్వీకరించిన కే.శ్రీనివాసరావు



**పెన్ పవర్ బ్యూరో బాపట్ల డిసెంబర్ 25:**

బాపట్ల రూరల్ నూతన సిఐగా శ్రీనివాసరావు బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజలు ఎలాంటి సమస్యలు ఉన్న నేరుగా తనను సంప్రదించవచ్చని చెప్పారు. ప్రజలతో మమేకమై ఫ్రెండ్లీ పోలీస్ వ్యవస్థను కాపాడుతానన్నారు. చట్ట విరుద్ధంగా కార్యకలాపాలు నిర్వహించేవారి సమాచారం తనకు అందించాలని కోరారు.

## క్రీస్తు బోధనలు మానవాళిని సన్మార్గంలో నడిపిస్తాయి :విడుదల రజనీ





**చిలకలూరిపేట పెన్ పవర్ ప్రతినిధి డిసెంబర్ 25**

క్రిస్మస్ మహా పర్వదినాన్ని పురస్కరించుకుని చిలకలూరిపేట పట్టణంలోని శాంతినిలయం మందిరంలో బ్రదర్ నందమూరి క్రిస్టర్ ఆధ్వర్యంలో జరిగిన ప్రత్యేక ప్రార్ధనలలో పాల్గొన్న మాజీ మంత్రి విడదల రజిని మాట్లాడుతూ క్రిస్మస్ పర్వదినం సందర్భంగా చిలకలూరిపేట నియోజకవర్గ క్రైస్తవులందరికీ ముందుగా శుభాకాంక్షలు తెలిపారు. సాటి మనుషుల పట్ల ప్రేమ, నిస్సహాయుల పట్ల కరుణ, శత్రువుల పట్ల క్షమ, ఆకాశమంతటి సహనం,అవధులు లేని త్యాగం, శాంతియుత సహజీ వనం, శత్రువుల పట్ల సైతం క్షమా గుణం.. ఇవన్నీ తన జీవితం ద్వారా మాన వాళికి క్రీస్తు ఇచ్చిన మహోన్నత సందేశాలన్నిక్రీస్తు బోధనలు ఎప్పటికీ మనుషులందరినీ సన్మార్గంలో నడిపిస్తాయని విడదల రజిని పేర్కొన్నారు.

## దేశాభివృద్ధికి, బిజెపి బలోపే తానికి వాజ్‌పేయి సేవలు చిర స్మరణీయం

**బిజెపి జిల్లా ఇంచార్జ్, ప్రముఖ సీనియర్ న్యాయవాది బండారుపల్లి హేమంత్ కుమార్**

**చీరాల, డిసెంబర్ 25,పెన్ పవర్**

భారతదేశ అభివృద్ధికి, భారతీయ జనతా పార్టీ బలో పేతానికి, అటల్ బిహారీ వాజ్ పేయి చేసిన సేవలు చిరస్మరణీ యమని, బిజెపి సీనియర్ నేత, బాపట్ల పార్ల మెంట్ జిల్లా ఇంచార్జ్, ప్రముఖ సీనియర్ న్యాయవాది బండారుపల్లి హేమంత్ కుమార్ అన్నారు. భారతీయ జనతా పార్టీ వ్యవ స్థాపక అధ్యక్షులు, భారత మా జీ ప్రధాని మంత్రి అటల్ బిహా రీ వాజ్ పేయి శత జయంతి వేడుకలను, చీరాల భారతీయ జనతా పార్టీ ఆఫీసు నందు, అత్యంత ఘనంగా నిర్వహించారు. అటల్ బిహారీ వాజ్ పేయి చిత్రపటానికి పూలమా లలు వేసి, ఘనంగా నివాళుల ర్పించి, వాజ్ పేయి దేశానికి చేసిన సేవలు గుర్తుచేసుకున్నా రు. ఈ సందర్భంగా ముఖ్య అ తిథి హేమంత్ కుమార్, ఇతర నాయకులు మాట్లాడుతూ, "జై జవాన్ జై కిసాన్ నినా దంతో పాటు, జై విజ్ఞాన్ అని చాటి చెప్పిన మహోన్నత వ్యక్తి అట ల్ బిహారీ వాజపేయి అని, నేషనల్ హైవేస్, పోక్రాన్ అణు పరీక్ష తొ ప్రపంచ దేశాల నడు మ, భారతదేశ కీర్తిని పెంచిన మహోన్నత వ్యక్తి, అటల్ బిహా రీ వాజ్ పేయిలాంటి వ్యక్తి జన్మ దినోత్సవాన్ని "గుడ్ గవర్నెన్స్ డే" గా జరుపుకోవడం, హర్షనీ యమన్నారు. కార్యక్రమంలో జిల్లా సెక్రటరీ కాకర్ల వెంకటేశ్వ ర్లు , చీరాల అసెంబ్లీ కన్వీనర్ అరవపల్లి కుమార్, టౌన్ అధ్య క్షులు శంకర్ శెట్టి నాగేశ్వరరా వు, యువ మోర్చా జిల్లా అధ్య క్షులు నాశన మణికుమార్, మహిళా మోర్చా అధ్యక్షురాలు జి. భవాని, సోషల్ మీడియా కన్వీనర్ వేముల వెంకటేష్, జిల్లా ఎగ్జిక్యూటివ్ నెంబర్ తడ వర్తి చంద్రశేఖర్, మేడికొండ భరణిరావు, బిట్రా శ్రీనివాస్, బక్కా మనోహర్ రెడ్డి, పెద్ద సంఖ్యలో నాయకులు, కార్య కర్తలు పాల్గొన్నారు.



# ఘనంగా జరిగిన క్రైస్ట్ చర్చ్ క్రిస్మస్ సంబరాలు

## వితంతులకు 50 చీరలు పంపిణీ







**పెద్ద దోర్నాల పెన్ పవర్ డిసెంబర్ 25**

మండల కేంద్రంలోనిహెడ్ క్వార్టర్ లోని క్రైస్ట్ చర్చ్ నందు పాస్టర్ బి.పాల్ స్పర్జన్ గారి ఆధ్వర్యంలో క్రిస్మస్ ఆరాధన ఘనంగా బుధవారం నిర్వహించారు . ఈ సందర్భంగా క్రైస్ట్ చర్చ్ సంఘకాపరి దేవుని దాసులు పాస్టర్ బి.అగస్టీన్ మాట్లాడుతూ క్రిస్మస్ సందేశం అందిస్తూ యేసు క్రీస్తు పుట్టుక సర్వమానావాళికి సంతోషం, సంరక్షణ, సమాధానం కలుగజేసిందని మరియు ప్రతి ఒక్కరూ క్రీస్తు ప్రేమను కలిగి జీవిస్తూ సమాజ శ్రేయస్సు కోసం, దేశ క్షేమము కొరకు అనుదినము ప్రార్థించువారిగా ఉండాలని తెలియజేసి క్రిస్మస్ కేక్ కట్ చేయడం జరిగింది.కేక్ కటింగ్ అనంతరం 50మంది పేదలకు మరియు వితంతువులకు చీరలు బహుకరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ పులుగుజ్జు సామేలు,ఆర్ అండ్ బి డిపార్ట్మెంట్ కాటి మధు, పిటిడి మర్రి చెన్నయ్య, ఉరవకొండ.ఏలియా, మాండ్ల వెంకటేశ్వర్లు సంఘపెద్దలు ,అధిక సంఖ్యలో విశ్వాసులు పాల్గొని క్రీస్తుని ఆరాధించడం జరిగింది.

## మాజీ ప్రధాని వాజ్ పేయికి నివాళులు అర్పించిన గిద్దలూరు తెలుగుదేశం నాయకులు



**గిద్దలూరు పెన్ పవర్ డిసెంబర్ 25**

భారతదేశ సూపరిపాలనాధక్షుడు మాజీ ప్రధానమంత్రి కీ.శే అటల్ బీహారి వాజ్ పేయి శతజయంతి సందర్భంగా గిద్దలూరు పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి ఆదేశాల మేరకు గిద్దలూరు తెలుగుదేశం నాయకులు వాజ్ పేయి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జీవితాంతం నీతి, నిజాయితీ, నిరాడంబరత, నైతిక విలువలు పాటిస్తూ, భారత రాజకీయాల్లో చెరగని ముద్ర వేసిన ఉత్తమ పార్లమెంటేరియన్‌గా, పోఖ్రాన్ అణుపరీక్షలు, కార్గిల్ యుద్ధం వంటి సాహోసోపేతమైన నిర్ణయాలతో దేశ కీర్తి ప్రతిష్టలను పెంచిన ధీరోదాత్తుడిగా, స్వర్ణ చతుర్భుజం, సర్వశిక్షా అభియాన్ వంటి కార్యక్రమాలతో దేశాన్ని ప్రగతిపథంలో నడిపించిన దార్శనిక నాయకుడు మాజీ ప్రధాని, భారతరత్న శ్రీ అటల్ బిహారీ వాజ్‌పేయి , దేశ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని నేడు ఆ మహా నాయకుడి శత జయంతి సందర్భంగా దేశానికి ఆయన అందించిన సేవలను స్మరించుకుంటూ ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మార్తాల సుబ్బారెడ్డి, కాపు సంఘం నాయకులు దుత్తా బాల ఈశ్వరయ్య, ఉలాపు బాల చెన్నయ్య, సీనియర్ నాయకులు గుంటక కొండయ్య యాదవ్, %ఌ%. గోపాల్ రెడ్డి, బాలనాగిరెడ్డి, బీసీ నాయకులు మండ్ల శ్రీనివాసులు, గిద్దలూరు మద్దిలేటి, దూదేకుల దస్తగిరి, బొర్రా రాఘవేంద్ర యాదవ్, జిల్లెల్ల సంపత్ రెడ్డి తదితరులు పాల్గొని నివాళులు అర్పించారు.

# క్రీస్తు బోధనలు ఆచరణీయం

### క్రిస్మస్ పండుగ పర్వదిన శుభాకాంక్షలు -రెవరెండ్ పాస్టర్ ముండ్ల కృపాకర్





**పెద్దదోర్నాల పెన్ పవర్ డిసెంబర్ 25**



మండల కేంద్రంలోని బాప్టిస్ట్ సంఘ కాపరి రెవరెండ్ పాస్టర్ ముండ్ల కృపాకర్ క్రిస్మస్ పర్వదినము పురస్కరించుకొని దైవ సందేశాన్ని బుధవారం అందించారు,క్రీస్తు బోధ నలు ఆచరణీయమని, పాపుల రక్షణ కోసం, శాంతి సందేశం కోసం దైవ దూతగా వచ్చి ఏసు మానవాళి కోసం రక్తం చిందించారని పాస్టర్ కృపాకర్ తెలియజేశారు. మండలంలోని క్రైస్తవ సోదర సోదరీమణు లందరికీ సంఘ సెక్రటరీ డోలు దేవదానం క్రిస్మస్ శు భాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎం.కృపాకర్ మాట్లాడుతూ ప్రేమకు, అభిమానానికి, సహనానికి, దయాకరుణకు మూర్తీభవించినటు వంటి రూపమే జీసస్ అని అన్నా రు. ప్రపంచంలో ఎక్కువ మంది జరుపుకుంటున్న పండుగ క్రిస్మస్ పండుగని, వారి ఆశయాలను వ్యాప్తి చేస్తున్న ప్రతి ఒక్కరికి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియచేసారు. ఆయన బోధనలు కేవలం ఏదో ఒక మతా నికి మాత్రమే సంబంధించినవి కావని, యావత్తు మానవాళికి మేలు చేసేవని అన్నారు. మండల కేంద్రంలోని రోమన్ క్యాథలిక్ చర్చ్, లూథరన్ చర్చ్, లివింగ్ ఇవాంజెలికల్ ఫెలోషిప్, సీయోను ప్రార్థన మందిరం, చర్చ్ ఆఫ్ క్రైస్ట్, తదితర చర్చిలలో క్రైస్తవ సోదరులు ఎంతో భక్తి శ్రద్ధలతో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.

# ఏసుప్రభువు సూక్తులు, బోధనలు అనుసరణీయం, ఆచరణీయం

**ఆనందోత్సవాలతో భక్తిశ్రద్ధలతో ఘనంగా ముగిసిన క్రిస్మస్ పర్వదిన వేడుకలు.**

**క్రైస్తవ సోదర సోదరీమణులతో నిండి కలకలలాడిన ప్రార్థన మందిరాలు.**

**గోపానిపల్లిలోని సిఎస్ఐ ప్రార్థన మందిరంలో ఘనంగా జరిగిన క్రిస్మస్ వేడుకలు.**

**ఏసుప్రభు జీవిత చరిత్ర, ఆయన సూక్తులను ఆశయాలను, బోధనలను వివరించిన రెవరెండ్ బి రమేష్, రెవరెండ్ బిజెపి జయానందం.**







**కొమరోలు పెన్ పవర్ డిసెంబర్ 25**

కొమరోలు మండలంలోని క్రైస్తవ సోదరీ సోదరీమణులు పిల్లాపాపలతో ,కుటుంబ సభ్యులతో మంగళ బుధవారాలలో క్రిస్మస్ పర్వదిన వేడుకలను అత్యంత భక్తిశ్రద్ధలు, ఆనందోత్సవాలతో ఘనంగా జరుపుకున్నారు. ఈనెల 24వ తేదీన క్రిస్మస్ ఈవ్ సందర్భంగా మంగళవారం సాయంత్రం క్రైస్తవులు ప్రార్థన మందిరాలకు వెళ్లి రాత్రంతా అక్కడే జాగరణ చేస్తూ ప్రత్యేక ప్రార్థనలలో పాల్గొన్నారు. ఇక బుధవారం క్రిస్మస్ పండుగ సందర్భంగా చర్చిలు భక్తులతో నిండి కళకళలాడాయి. క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకొని పలు ప్రార్థన మందిరాలలో నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనలలో వందలాది మంది భక్తులు పాల్గొన్నారు .ఆ సందర్భంగా ప్రార్థన మందిరాల నిర్వాహకులు, మత పెద్దలు ఏసుప్రభు జీవిత చరిత్రను వివరిస్తూ ఆయన ఆశయాలను సూక్తులను వివరించారు కాగా గోపానిపల్లి లోని సీఎస్ఐ ప్రార్థన మందిరంలో నిర్వహించిన కార్యక్రమానికి ఆ గ్రామం తో పాటు పరిసర గ్రామాల నుంచి క్రైస్తవ సోదర సోదరీమణులు చిన్నారులు అధిక సంఖ్యలో హాజరయ్యారు ఆ సందర్భంగా ప్రార్థనా మందిరంలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. మండల చర్చిల ఇన్చార్జి రెవరెండ్ బి రమేష్ క్రైస్తవ మత గ్రంథం బైబిల్ చదివి ఏసుప్రభు సూక్తులను వివరించారు .సిఎస్సి చర్చి ఇన్చార్జి రెవరెండ్ బిజెపి జయానందం ఆధ్యాత్మిక ఉపన్యాసం చేస్తూ ఏసుప్రభు సూక్తులు ,బోధనలు అనుసరణీయం ఆచరణీయమని పేర్కొన్నారు .ఏసుప్రభువు ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ ప్రేమ ,దయ, కరుణ ,పరోపకారం దైవచింతన , సమాజసేవ , తల్లిదండ్రులను పూజించటం, పెద్దలను గౌరవించడం తదితర సద్గుణాలను అలవర్చుకోవాలని కోరారు. అనునిత్యం దినచర్య చేసుకుంటూనే మనస్సు ఏసుప్రభు పై ఉంచి ప్రభువు సూక్తులను ఆచరిస్తూ ఉండాలన్నారు. దైవచింతన వలన మనలో మానసిక ప్రశాంతత కలుగుతుందని, మంచితనం ,ప్రేమ, దయ, కరుణ పరోపకారం లాంటి సద్గుణాలు అలవడి మనం మంచి ప్రవర్తనతో మంచి మార్గంలో జీవనం సాగించవచ్చని పేర్కొన్నారు. ఏసుప్రభు జీవితం అందరికీ ఆదర్శప్రాయం కావాలని, క్రిస్మస్ పర్వదినం విశ్వ మానవాళికి ఆనందదాయకమైన పర్వదినమని ఆయన వివరించారు .ఆ కార్యక్రమంలో అధిక సంఖ్యలో మహిళలు బాల బాలికలు పాడిన కీర్తనలు వీనులకు విందు చేశాయి క్రిస్మస్ పర్వదిన సందర్భంగా పలువురు క్రైస్తవులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు.

## పొదిలిలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు



**పొదిలి, పెన్ పవర్ డిసెంబర్ 25**

పొదిలి లో బుధవారం నాడు క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి ఈ సందర్భంగా పట్టణంలోని పలు చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు అలాగే ఆయా చర్చిలకు చెందిన పాస్టర్లు ఏసుక్రీస్తు జననంతో పాటు ఆయన చేసిన త్యాగాలను వివరించారు క్రిస్మస్ పండుగ సందర్భంగా క్రైస్తవ సోదరులు అధిక సంఖ్యలో చర్చిల్లో జరిగిన ప్రార్థనలకు హాజరయ్యారు అనంతరం క్రైస్తవ సోదరులకు వివిధ సామాజిక వర్గాలకు చెందిన వారు పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.

## పారా నిశ్చితార్థ వేడుకల్లో పాల్గొన్న బొల్లా నరసింహారావు దంపతులు



**పెన్ పవర్ పామూరు డిసెంబర్ 25**

మండలంలోని కొండారెడ్డిపల్లి గ్రామం నందు బుధవారం పారా వెంకటేశ్వర్లు కుమార్తె నిశ్చితార్థ వేడుకల్లో పాల్గొన్న లక్ష్మీ నరసాపురం ఎంపీటీసీ తెలుగుదేశం నాయకులు బొల్లా నరసింహారావు దంపతులు. నిశ్చితార్థం కార్యక్రమంలో పాల్గొని వారిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో పోక వినోద్, ఉప్పుగుండ సురేష్, నర్సింగ్ సాంబయ్య, తెలుగుదేశం పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కుమారుని జన్మదినం సందర్భంగా సంజీవని అనాధ వృద్ధాశ్రమంలో అన్నసమారాధన




**గిద్దలూరు పెన్ పవర్ డిసెంబర్ 25**

రాచర్ల మండలంలోని యడవల్లి గ్రామానికి చెందిన మొర్రి. సుమంత్ 17.వ జన్మదినం పురస్కరించుకొని సుమంత్ తల్లిదండ్రులు యశ్వంత్ ఎడ్యుకేషన్ సొసైటీ గౌరవ అధ్యక్షులు మొర్రి. పిచ్చయ్య , తిరుపతమ్మలు గిద్దలూరు పట్టణంలోని సంజీవని అనాధ వృద్ధాశ్రమంకు వెళ్లి కేక్ కట్ చేసి అందరికీ పంచిపెట్టారు.తదనంతరం వృద్ధులకు అన్న సమారాధన చేశారు దాతలు డాక్టర్ మొర్రి పిచ్చయ్య దంపతులు మాట్లాడుతూ... తన కుమారుని పుట్టినరోజును అనాధాశ్రమంలో జరుపుకొని అన్నసమారాధన ఏర్పాటు చేయడం చాలా ఆనందంగా ఉందని తెలిపారు. తన ఆశ్రమానికి వచ్చి వృద్ధులకు అన్నసమారాధన చేసిన డాక్టర్ మొర్రి.పిచ్చయ్య దంపతులను ఆశ్రమ నిర్వాహకులు రాజశేఖర్ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలయ్య, ఫరూక్, పరమేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు.

## మాజీ ప్రధాన మంత్రి వాజ్ పేయి జయంతి వేడుకలు

**పెద్ద దోర్నాల, పెన్ పవర్ డిసెంబర్ 25**

ప్రపంచం గర్వించదగ్గ మహోన్నత వ్యక్తి దివంగత నేత అటల్ బిహారి వాజ్ పేయి బిజెపి పార్టీ మండల కన్వీనర్ సురవరం గండి వీరారెడ్డి అభివర్ణించారు బుధవారం స్థానిక శివసదనంలోబిజెపి ఆధ్వర్యంలో అటల్ బిహారి వాజ్ పేయి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా భారతీయ జనతా పార్టీ మండల కన్వీనర్ సురవరం గండి చిన్న వీరారెడ్డి మాట్లాడుతూ భారతమాత గర్వించదగ్గ ముద్దుబిడ్డ మాజీ ప్రధానమంత్రి హోటల్ బీహారి వాజ్ పేయి ఆయన అన్నారు. ప్రజాసేవే నిజమైన దేశసేవగా భావించి తన జీవితాంతం ప్రజాసేవకే కృషిచేసిన వాజ్ పేయి అందరికీ ఆదర్శప్రాయుడని అని అన్నారు. తన సేవల ద్వారా గుర్తింపు పొంది భారతరత్న అవార్డు పొందిన వాజ్ పేయి లాంటి మహనీయులను అందరూ గుర్తుంచుకోవాలన్నారు అటువంటి మహనీయుల అడుగుజాడల్లో నడవడం దేశానికి ఎంతైనా మేలు కలుగుతుందని అభిప్రాయపడ్డారు. ముందుగా వాజ్ వేయి చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు ఈ కార్యక్రమంలో స్టేట్ కౌన్సిలర్ నెంబర్ మల్లారెడ్డి.కిసాన్ మోర్చా అల్లు రెడ్డి. ఓబీసీ శ్రీను.ఎస్సీ మోర్చ బిజెపి కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



